ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 13 మే, 2026 | పేజీలు : 08


## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఝాన్సిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలో గల పురాతనమైన శ్రీపాటిమీది ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రంగు రఘు శర్మ ఆధ్వర్యంలో మన్యు సూక్త విధానేన స్వామి వారికి పంచామృతాభిషేకం, సింధూర లేపనం, సహస్రనామార్చన, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర స్వామి ఆలయ అర్చకుడు డీవీఆర్ శర్మ, వార్డు సభ్యులు సునీల్, రమ, సోమన్న, హనుమాన్ స్వాములు కృష్ణమూర్తి, నాగరాజు, నారాయణ, నరహరి, సోమన్న, సుధాకర్, సారంగపాణి, మధు, భక్తులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి



**ప్రజాపక్షం/జనగామ :** భూ భారతి పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత, కలెక్టర్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్‌లో భూ భారతి పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయా మండలాల పెండింగ్ ధరఖాస్తుల ప్రక్రియపై క్షుణంగా సమీక్షించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతితో గల మాడ్యూల్స్‌లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్ కోర్టు కేసులు, జీపీపీ, పిపిపి నాలా తరతర పెండిమగ్ ధరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాన్నారు. పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారంపై వేగం పెంచడం ద్వారానే ఇది పరిష్కారం అవుతుందని, ఆర్‌డిఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఈఆఫీస్ వినియోగాన్ని పెంచి పరిపాలనలో పారదర్శకత వేగాన్ని సాధించాలన్నారు. ఈ ఆఫీస్ వ్యవస్థను పూర్తి స్థాయిలో అమలు చేసి, సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమీక్షలో ఆర్‌డిఓ గోపిరాం, అన్ని మండలాల తహాశీల్దార్లు పాల్గొన్నారు.

**రోడ్డు భద్రత ప్రమానాలు, మార్గదర్శకాలను పాటించాలి**

రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రత ప్రమాణాలు, మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్‌లో డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నేషనల్ హైవేలు రెండు లేన్‌ల రోడ్డు పనులు వేగంవంతం చేయాన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల చేత రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నేషనల్‌హైవే రోడ్డుల వద్ద ప్రమాణికుల భద్రత కోసం తగు ప్రమాణాలను పక్కాగా పాటించాలన్నారు. రహదారులకు ఇరు వైపులా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా లైటింగ్ తప్పకుండా ఉండాలన్నారు. స్లో గో బోర్డులు ఏర్పాటు చేయాలని, 108 సౌకర్యాలు పెంచాలని, జనగామలోని సోషల్ వేల్ఫేర్ పాఠశాల వద్ద ఉన్న హనుమాన్ ఆలయం వద్ద గల రంబుల్ స్ట్రిప్స్, జీబ్రా పేయింటింగ్ వేయాలన్నారు. పాలకుర్తి, వావిలాల క్రాస్‌వద్ద రోడ్డు వేడల్పుకు చర్యలు తీసుకోవాలని, పెంబర్తి యూటర్న్ వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంఛార్జీ ఆర్‌బి ఈఈ సరిత, ఆర్టీఓ శ్రీనివాస్‌గౌడ్, ఎక్సైజ్ అధికారి అనిత, డిఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు, ఆర్‌టిఏ సభ్యులు అభిగౌడ్, జనగామ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

**మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

యువత మత్తుకు బానిస కాకుండా బత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఎక్సైజ్, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించారు. రైల్వే స్టేషన్, ఆర్టిసి బస్టాండ్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టాలని, దాబాల వద్ద ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు ప్రత్యేక తనిఖీలు నిర్వయించాలన్నారు. మత్తుకు యువత బానిస కావొద్దని హితవులు పలికారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ ఎస్పీ అనిత, ఆర్‌టిఓ శ్రీనివాస్‌గౌడ్, డిఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడమే

## ప్రధాన లక్ష్యం: ఎస్‌పి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి పోలీస్ స్టేషన్, డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించారు. అనంతరం స్టేషన్ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఎస్సైలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### నోయిడా కార్మికుల పోరాటానికి

## కార్మిక సంఘాల మద్దతు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నోయిడా, గ్రేటర్ నోయిడా, మనేసర్, గురుగ్రామ్, ఫరీదాబాద్, జాతీయ రాజధాని ప్రాంతంలోని మరికొన్ని ప్రాంతాలలో సమ్మె చేస్తున్న కార్మికులపై ఉత్తర ప్రదేశ్, హర్యానాలో పోలీసులు జరిపిన క్రూరమైన అణచివేతను సిఐటియు, ఏఐటియుసి కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. నోయిడా కార్మికుల పోరాటానికి మంగళవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, నోయిడా కార్మికుల పోరాటానికి సంఘీభావంగా కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాలకు ప్రభుత్వ యంత్రాంగం బహిరంగంగా అనుకూలంగా వ్యవహరిస్తూ, అమాయక కార్మికులు, ప్రజలపై చేస్తున్న ప్రత్యక్ష దాడి ఇది. ఇది కార్మికుల ప్రజాస్వామ్య హక్కులపై ప్రభుత్వం మద్దతు ఇస్తున్న కార్పొరేట్ దాడికి ఏమాత్రం తక్కువ కాదు అన్నారు.గత మూడు నెలలుగా, ఉత్తర, మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాలలో కాంట్రాక్టు పారిశ్రామిక కార్మికుల అమానుష దోపిడీకి వ్యతిరేకంగా పారిశ్రామిక కార్మికులు తీవ్రస్థాయిలో ప్రతిఘటనను చేపట్టారనీ, ఇది ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె స్ఫూర్తిని కొనసాగిస్తోందనీ, వారి పోరాటానికి రాబోవు కాలంలో సంపూర్ణ మద్దతు తెలియజేయాల్సిన అవసరం భారత కార్మిక వర్గం మీద ఉందని ఆయన అన్నారు.అరెస్టు అయిన కార్మికులు, కార్యకర్తలందరినీ తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని, అన్ని తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని, అణచివేత, అక్రమ నిర్బంధాలకు ముగింపు పలకాలి రమేష్ డిమాండ్ చేశారు.ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలనీ, ట్రేడ్ యూనియన్లతో తక్షణమే త్రైపాక్షిక చర్చలు జరపాలనీ, నెలకు రూ. 26,000 కనీస వేతనం. కచ్చితమైన 8 గంటల పనిదినం, అదనపు పనికి రెట్టింపు ఓవర్‌టైమ్ చెల్లింపు, పని ప్రదేశంలో భద్రతకు హామీ, మరియు ఇతర చట్టబద్ధమైన ప్రయోజనాలు కనిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బొట్లచక్రపాణి మెట్టు రవి వడ్లూరి శ్రీనివాస్ కారు ఉపేందర్ మంద మల్లేశం, యాస బాబు,అనిల్ ఏఐటీయూసీ నాయకులు ధర్మల రాంమూర్తి, రాజు,పూర్ణచందర్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.



## త్యాగధనుడు, పేదల పెన్నిధి అమరుడు కుమారస్వామి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** పేద ప్రజల హక్కుల సాధన కోసం విద్యార్థి దశ నుండి భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి పేద ప్రజల హక్కుల సాధన ఉద్యమంలో త్యాగనిరతితో ధైర్య సాహసాలతో అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్న ముజీగా కుమారస్వామి నేటి తరానికి ఆదర్శప్రాయుడని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో ముజ్జిగా కుమారస్వామి భౌతిక దేహానికి పూల మాల వేసి జోహార్లు అర్పించడం జరిగింది. కుమారస్వామి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. విద్యార్థి, యువజన నేతగా, వార్డెన్ గా, పేద ప్రజలకి విద్యార్థులకి నిర్విరామ సేవ చేసిన నిగర్వి అని వారు తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి,నాయకులు రేణిగుంట్ల రాజయ్య, నేదునూరి సాంబయ్య, వీరమల్లు, ముజ్జిగ అజయ్, ముజిగ పరుశురాములు అంకేశ్వరం రవి, కుమారులు ముజిగ రామకృష్ణ,శ్రీనివాస్, భార్య భారతి, కూతురు భాగ్య,కోడలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు జెండా ఊపి ప్రారంభించిన నాయిని

**ప్రజాపక్షం/కాజీపేట:** హైదరాబాద్‌లోని హజ్ హౌస్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరిన భక్తులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి యాత్రను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు హజ్ యాత్రకు వెళ్తున్న భక్తులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారి యాత్ర సుఖసంతోషాలతో విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. దేశంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని ప్రార్థించాలని భక్తులను కోరారు.హజ్ యాత్ర ముస్లిం సోదరుల జీవితంలో అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక ప్రయాణమని పేర్కొన్న ఎమ్మెల్యే, భక్తులు క్షేమంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్,పీఠాధిపతి కుసురు పాషా, అజ్మతుల్ల,అబూబకర్,ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హజ్ కమిటీ సభ్యులు, భక్తుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిమార్గంలో ప్రజలు ధర్మం వైపు నిలబడాలి: సర్పంచ్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ప్రజలందరు భక్తి మార్గంలో నడుస్తూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా సీతారామచంద్ర స్వామి దేవాలయంలో హనుమాన్ మాలధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చాలా కఠినంగా ఉండే దీక్ష ఇట్టి దీక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న స్వాములు ఎంతో పుణ్యాన్ని పొందుతారన్నారు. అనంతరం స్వాములకు వేద మంత్రోచ్చారణల మధ్య ఇరుముడి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో గల శ్రీ పశుపతినాథ్ దేవస్థానం(శివాలయం) లో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో కళకళలాడగా, ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, అభయాంజనేయ స్వామికి మంత్రోచ్చారణల నడుమ మన్యసూక్త పంచామృత అభిషేక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి తెలిపారు.అనంతరం స్వామివారికి మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.హనుమాన్ జయంతి మంగళవారం రావడం ఎంతో విశిష్టమైన సందర్భంగా భావిస్తున్నామని, ఈ పవిత్ర దినాన స్వామివారి సేవలో పాల్గొనడం తమ అదృష్టమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి గీతాలు, జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంజి భావన్ ఋషి, ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

## హనుమకొండ టౌన్‌లో



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకము అలంకరణ కవచం అర్చన లు జరుపి హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ధ్వజారోహణ పూర్ణాహుతి జరిపించారు. ఆంజనేయం మున్నూరు కాపు పరపతి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు వేల మంది స్వాములు, భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ స్వాములకు ఇరుముడి 800 మంది స్వాములకు కట్టడం జరిగింది. 30 డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల కోమల కిషన్, ఏడో డివిజన్ మాజీ కార్పొరేటర్ వేముల వాసు, తోట పవన్, కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కర్రు దశరథ్, మాదాసు మొగలయ్య, అంబటి నరేందర్, గంద్రాతి సుధాకర్, గంట సత్యం పాల్గొన్నారు. దేవాలయాల అర్చకులు రామాచారి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వాములకు ఇరుముడి కట్టడం జరిగింది. కార్యక్రమ అనంతరం బిక్ష ఏర్పాట్లు చేయగా కార్యక్రమంలో స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకొన్నారు.

## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరత్ ను వెంటనే అరెస్టు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్ ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదాలత్ జంక్షన్ అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారం చేసి తనపై హనీ ట్రాప్ జరిగిందని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.బాలికపై అత్యాచారం జరిగినట్లు బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన సందర్భంలో భగీరత్ పై ఫోక్సో కేసు నమోదు అయ్యి సుమారు నాలుగు రోజులు గడుస్తున్న పోలీసులు ఇంకా నిందితుడిని అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేవలం అధికార బలంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బాలికపై అత్యాచారం జరిగితే హనీట్రాప్ అనడం సిగ్గుచేటు అన్నారు. వేరే మతం వారు హిందూ అమ్మాయిలను ప్రేమ పేరుతో వేధిస్తే లవ్ జిహాద్ అంటున్నారు మరి హిందూమతంలోనే హిందూ అబ్బాయి హిందూ అమ్మాయిని అత్యాచారం చేస్తే హనీ ట్రాప్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా రాష్ట్ర డీజీపీ చొరవ తీసుకొని నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,ఇస్లావత్ రవీందర్, రమ, దాసరి సరిత, సుధా మల్ల సరిత, కవిత శారద, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/కాజీపేట :** హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు మడికొండలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై టీపీసీసీ అధ్యక్షుడికి ఆత్మీయ స్వాగతం తెలిపారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, మండల మరియు డివిజన్ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 వరకు విద్యుత్ ఏర్పాట్లను పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఈ నెల 21 నుండి జూన్ 1వరకు జరిగే సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఈ నెల 15 వరకు పూర్తి చేయాలని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం క్షేత్రంలో పుష్కరాల సందర్భంగా కొనసాగుతున్న విద్యుత్ ఏర్పాట్లను మంగళవారం సిఎండి వరుణ్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా పుష్కర ఘాట్, ప్రయాణ ప్రాంగణం, పార్కింగ్, భక్తులు ఎక్కువగా రాకపోకల రద్దీ కొనసాగే ప్రాంతాలలో జరుగుతున్న విద్యుత్ పనులను స్వయంగా పర్యవేక్షించారు. తాత్కాలిక విద్యుత్ లైన్లు, స్ట్రీట్ లైటింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ భద్రతా చర్యలు, నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా అందించేందుకు ఎన్‌పీడీసీఎల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యుత్ సంబంధిత పనులలో అధిక భాగం ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన పనులన్నింటిని ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల సమయంలో ఎలాంటి విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉండాలని సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అదే విధంగా విద్యుత్ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిఎండి వెంట సీఈ రాజు చౌహాన్, ములుగు బిక్షపతి, కాటారం డీఈ ఆపరేషన్ నాగరాజు,టెక్నికల్ డీఈ జగదీశ్, ఎంఆర్టీ సి డీఈ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## భూమి సర్వే రిపోర్టులు ఉన్నా వేధిస్తున్నారంటూ బాధితుడి ఆవేదన

**ప్రజాపక్షం/ కాజీపేట :** శాయంపేట జాగీర్ పరిధిలో ఉన్న 103 సర్వే నెంబర్‌లోని తన స్థలంలోకి కొంతమంది వ్యక్తులు అక్రమంగా చొరబడుతూ, తనను మూడున్నర ఏళ్లుగా వేధిస్తున్నారని బాధితుడు సమరసింహ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన ఆవేదనను వ్యక్తం చేశారు.అధికారిక సర్వే జరిగినా ఆగని వేధింపులు సమరసింహ తెలిపిన వివరాల ప్రకారం. శాయంపేట జాగీర్ లోని 103 సర్వే నంబర్‌లో తనకు 20 గుంటల భూమి ఉంది. దీనిపై గతంలోనే జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు గూగుల్ కోఆర్డినేట్స్‌తో కూడిన అధికారిక సర్వే పూర్తయిందని, రిపోర్టు కూడా తనకే అనుకూలంగా వచ్చిందని ఆయన తెలిపారు. అయినప్పటికీ, పక్కనే ఉన్న 108/సి సర్వే నెంబర్ పేరుతో మదూరి రంజిత్, మదూరి రాజేష్ అనే వ్యక్తులు తన భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.లేబర్ మహిళలపై దాడి.. పోలీసుల తీరుపై విమర్శలు ఇటీవల తాను తన స్థలంలో కన్స్ట్రక్షన్ పనులు ప్రారంభించగా, సదరు వ్యక్తులు వచ్చి పిల్లర్లను పీకేయడమే కాకుండా, అక్కడ పనిచేస్తున్న మహిళా కూలీలను దూషించి, భౌతికంగా దాడి చేశారని సమరసింహ ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, తన ఫిర్యాదు తీసుకోకుండా ఎదుటి పక్షం వ్యక్తుల ఫిర్యాదును స్వీకరించారని ఆయన వాపోయారు.బ్యాంకు అధికారులకు లేఖ ప్రస్తుతం పోలీసులు బ్యాంకు అధికారులకు ఒక లేఖ రాశారని, ఆ లేఖలో 103 సర్వే నంబర్‌లోని సమరసింహ ప్లాట్లలోకి మదూరి రంజిత్, రాజేష్‌లు ఎంక్రోచ్ ఆక్రమణ అవుతున్నారని, వెంటనే వచ్చి హద్దులు నిర్ధారించాలని కోరినట్లు ఆయన వెల్లడించారు. రాజకీయ ఒత్తిళ్లు కొండా మురళి నుంచి మొదలయ్యాయని తెలిపారు. మంత్రి అనుచరులు కొంత మంది కలిసి పోలీసులు మున్సిపాలిటీ ఎలక్ట్రిసిటీ అధికారులతో కలిసి తీవ్ర ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మీటర్ దొంగతనాన్ని గురి అవుతే నిబంధనల మేరకు మూడున్నర నెలల తర్వాత కొత్త మీటర్ బిగించారని అయితే కొత్తగా వచ్చిన అధికారి బిగించిన తెల్లారే వచ్చి మీటర్ తీసివేయాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారని అన్నారు. అధికారులు త్వరగా స్పందించి హద్దులను చూపిస్తే ఈ గొడవలకు ముగింపు పడుతుందని, తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

# బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

ప్రజాపక్షం/జనగామటౌన్: బండి భగీరథ్‌ను అరెస్ట్ చేసి వెంటనే రిమాండ్‌కు తరలించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ సెంటర్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చట్టాన్ని భద్రతను కాపాడాల్సిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇంట్లోనే చట్టాన్ని ఉల్లంఘించడం సమాజానికి ఏం సందేశాన్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పదవిలో ఉండి ప్రజలు సిగ్గుపడే పని చేసిన తన కొడుకుని సమర్థించుకుంటున్న బండి సంజయ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని లేదంటే డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్య, జిల్లా కమిటీ సభ్యులు నల్ల సాత్విక్ రెడ్డి, ఆమనగంటి అరవింద్, కళ్యాణ్, వేణు, మనిత్, తదితరులు పాల్గొన్నారు.

# తమలపాకులపై శ్రీరామ నామం

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణంలోని గుండ్లగడ్డ కాలనీకి చెందిన భక్తులు ప్రతి ఇంటి నుంచి తమలపాకులపై శ్రీరామ సీతారామ అని రాసి ఆలయానికి తీసుకువచ్చి హనుమంతునికి సమర్పించడం జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యగారు సాంబమూర్తి, ప్రకాష్, శ్రీనివాస్, శ్రీను, ప్రభాకర్, నిఖిల్, చారి, విఘ్నేష్, శ్రీకాంత్, అనురాధ, రాణి, మాధవి, రమ, మ్యాగీ, శ్రీవల్లి, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బాధ్యతా రాహిత్య వల్లనే నీట్ పేపర్ లీక్

ప్రజాపక్షం/భూపాలపల్లి: కేంద్ర ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరించడం వల్లనే (నీట్) నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ పేపర్ లీక్ అయిందని సేవాలాల్ విద్యార్థి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఆరోపించారు. ఈసారిలక్షలాది మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టాయని సేవాలాల్ విద్యార్థి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈసారి దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా, మన రాష్ట్రం నుండి దాదాపు 70 వేల మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గతంలో కూడా నీట్ పరీక్ష పేపర్ లీక్ అయినప్పటికీ, ఈసారి అయినా పకడ్బందీగా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్ష నిర్వహిస్తారని అందరూ ఆశించారు. కానీ ఏ మాత్రం బాధ్యత లేకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరం అని అన్నారు.ఇప్పటికే ఎన్ఎంసి నిబంధనలను సడలిస్తూ, వైద్య ప్రమాణాలను పాటించకుండా మెడికల్ కాలేజీలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ వైద్య విద్యను ప్రమాదంలో పెట్టడమే కాకుండా, ప్రజల ప్రాణాలను కూడా ప్రమాదంలో పెడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అధికారికంగా నీట్ పేపర్ లీకేజ్ జరిగిన విషయం నిర్ధారణ కావడం, 180 ప్రశ్నల్లో 135 ప్రశ్నలు లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థకు మచ్చగా మారిందన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, అలాగే కేంద్ర విద్య శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు.

# ఆసుపత్రి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనకు సిద్ధం



ప్రజాపక్షం/భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని వంద పడకల హాస్పిటల్ నీటి సమస్యను పరిష్కరించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని సందర్శించి అనంతరం రోగులతో మాట్లాడి వారి వసతులను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, కనీసం తాగడానికి, టాయిలెట్లకు కూడా నీళ్లు లేకపోవడంపై ఆయన మండిపడ్డారు. రోగులు బయట నీళ్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి పక్కనే మిషన్ భగీరథ మెయిన్ పైప్‌లైన్ ఉన్నప్పటికీ, ఆసుపత్రికి కనెక్షన్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గతంలోనే ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి పురోగతి లేదని గండ్ర తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న డైట్ (ఆహారం) నాసిరకంగా ఉందని, వైద్య సేవల పర్యవేక్షణ లోపించిందని దుయ్యబట్టారు. తక్షణమే నీటి సమస్యను పరిష్కరించి, వైద్య సేవలను మెరుగుపరచాలని, లేనిపక్షంలో ఆసుపత్రి ముందే ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక నాయకులు సెగ్గం సిద్ధు, మాడ హరీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దీక్షకుంట పేదల ఇండ్ల స్థలాలు ఉన్నాయా?

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో పేదల ఇండ్ల స్థలాల వ్యవహారం ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. 1993...94లో ఆనాటి ప్రభుత్వం సర్వే నంబర్లు 103, 104లలో సుమారు మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేసి గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చింది కానీ, మూడు దశాబ్దాలు గడిచినా ఆ ప్లాట్లు ఎక్కడున్నాయో మాత్రం ఎప్పటికీ ఎవరికి తెలియని దుస్థితి, పట్టా ప్రతాలు ఇచ్చి ఫోటోలు దిగిన ఆనాటి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆ తర్వాత ఆ పేదల గోడును గాలికొదిలేశారు. మీకు స్థలం ఇచ్చామని కాగితం చేతిలో పెట్టి స్థలం ఎక్కడ? అని అడిగితే సమాధానం చెప్పని ఆనాటి రెవెన్యూ వ్యవస్థపై గ్రామస్తులు, లబ్దిదారులు, మండిపడుతున్నారు. ఇంకా విచిత్రం ఏమిటంటే..ప్లాట్లు చూపించని అధికారులు, ఇల్లు ఎందుకు కట్టలేదు..పట్టాలు రద్దు చేస్తామంటూ లబ్దిదారులను బెదిరించడం బాధితుల్లో ఆగ్రహం రేపుతోంది. స్థల ఎక్కడుదో తెలియని పేదవాడు ఇల్లు ఎలా కట్టాలి? ఇదేనా ప్రభుత్వ పరిపాలన అంటూ గ్రామంలో చర్చ నడుస్తోంది. గ్రామస్తులు అనుమానం మరింత తీవ్రమైంది. పేదల కోసం కొనుగోలు చేసిన భూములు కాలక్రమేణా కబ్జాలకు గురయ్యాయా..? రికార్డుల్లో ఉన్న భూమి నేల మీద ఉందా? కనిపించడం లేదే..? దీనిపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ప్రజలు, ఆనాటి లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారు. ఒక వైపు ప్రస్తుత ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు అంటూ గొప్పలు చెప్పుకుంటుంటే..మరో వైపు 32 ఏళ్లుగా పట్టాలు పట్టుకొని తిరుగుతున్న దీక్షకుంట పేదల దుస్థితి అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి, తహసీల్దారు వేముల రాజ్‌కుమార్‌లు స్పందించి.

ప్రత్యేక సర్వే నిర్వహించి అసలు భూమిని గుర్తించాలని, లబ్దిదారులు ప్రజలు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు దీక్షకుంటను ఇందిరమ్మ గృహాల నిర్మాణ పైలట్ గ్రామంగా గుర్తించి ఈ భూములలో లబ్దిదారులకు వెంటనే ఆనాటి పట్టాలు పొందిన లబ్దిదారులకు స్థలం చూపించి ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. పేదవాడికి ఇచ్చిన పట్టా కాగితం కాదు...అతడికి కట్టే గూడె ప్రభుత్వానికి నిజమైన గౌరవమని గ్రామస్తులు లబ్దిదారులు ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# కాంగ్రెస్ నుండి బహిష్కరణ



ప్రజాపక్షం/వేలేరు: కాంగ్రెస్ పార్టీలోనే ఉండుకుంటూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న జల్తారు శ్రీనివాస్,మంతపురి రాజులను కాంగ్రెస్ పార్టీ నుండి స్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా సెక్రెటరి,వేలేరు మండలఅధ్యక్షుడు కత్తి సంపత్ తెలిపారు,మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని తన నివాసం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు,ఎంఎల్ఏ కడియం శ్రీహరి ఆదేశానుసారం వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన జల్తారు శ్రీనివాస్,మంతపురి రాజులను కాంగ్రెస్ పార్టీ నుండి స్పెండ్ చేస్తున్నామని అన్నారు.వీరిద్దరు కాంగ్రెస్ పార్టీలో ఉండుకుంటూ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీనుండి సస్పెండ్ చేయడం జరుగుతోందని అన్నారు.ఇంకా మండలంలో ఎవ్వరైనా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతటివారినైనా సరే పార్టీనుండి సస్పెండ్ చేయడం జరుగుతోందని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కత్తి సంపత్,మెరుగు ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ వైఖరి మార్చుకోవాలి



ప్రజాపక్షం / జనగామ : జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తన వైఖరిని మార్చుకోవాలని పలువురు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కలెక్టర్ పెడుతున్న పలు షరతులు ప్రజలకు ఆక్షేపనగా ఉన్నాయన్నారు. మంగళవారం జనగామలోని విజయ పంక్షన్‌హాల్‌లో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం బొట్ల శేఖర్ అధ్యక్షతన నిర్వయించారు. ఈ సందర్భంగా జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కత్తుల రాజిరెడ్డి, హై కోర్టు అడ్వకేట్ సాదిక్ అలీ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, కౌన్సిలర్ జ్యోతి,విజయ డైరీ నిర్వాహకులు రాలు విజయలక్ష్మి, గొంగళ్ల రామకృష్ణ, కట్ల సదానందం, కన్నారపు పరశురాములు, సుంచు విజేందర్ మల్లిగారి రాజు, యండి దస్తగిరి, జోగు ప్రకాష్, బూడద గోపి మాట్లాడారు. ఒక కలెక్టర్ టీ స్టాల్ మంజూరు చేస్తే మరో కలెక్టర్ తీసేయడం సరియైంది కాదన్నారు. జిల్లా కలెక్టర్‌కు దళితులు అంటే గిట్టడం లేదని, కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయ సామాగ్రి జప్తుపై హై కోర్టులో కేసు ఉందన్నారు. విజేందర్, సింగారపు రమేష్, యండి అజహార్, కొలిపాక నర్సింహులు, పజ్జూరి జయహరి, కాసాని ఉపేందర్, జాల రమేష్, తిప్పారపు ఉపేందర్, జితేందర్, ఉల్లెంగుల మణికుమార్, ఎండబట్ల భాస్కర్, ఆశీష్, పల్లెర్ల లలిత, పొత్కనూరి ఉపేందర్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# విద్యావారోత్సవాల విజయానికి సర్పంచుల సహకారం కీలకం

ప్రజాపక్షం/గూడూరు: విద్యా వారోత్సవాల నిర్వహణను విజయవంతం చేయడంలో గ్రామ సంచాయతీల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని మండల విద్యాశాఖ అధికారిని ఆడెపు సుజాత తెలిపారు. ఈనేపథ్యంలో గూడూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈసదస్సు నేడు బుధవారం ఉదయం 9గంటలకు గూడూరు ఛాబుర ఉన్నత పాఠశాలలో నిర్వహించబడనుంది విద్యా అభివృద్ధి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుదల విద్యార్థుల హాజరు పెంపు విద్యా వారోత్సవాల ఉద్దేశాలు కార్యక్రమాల అమలుపై సర్పంచులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల గౌరవ సర్పంచ్‌లు తప్పనిసరి ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివో కార్యాలయం ఆదేశించినట్లు ఎంఈఓ ఆడెపు సుజాత పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకారం అవసరమపని ఆమె అన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




ప్రజాపక్షం/జఫర్‌గఢ్: తమ వృత్తిని పరమావధిగా ఎంచుకున్న యాదవులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశామని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన పర్యావరణంలో భాగంగా ఇంకుడు గుంతల కార్యక్రమం గురించి సెకండ్ వైస్ ప్రెసిడెంట్ మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ ఇంటిపై పడ్డ వాన నీరు ఇంట్లోనే ఇంకుడు గుంత ఏ విధంగా నిర్మించుకోవాలో అవగాహన కల్పించారు. అనంతరం చిరు వ్యాపారులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరి అంచూరి యుగంధర్, రౌద్ర రాజు, వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ మేనేజర్ బోనగిరి శ్రవణ్ కుమార్, సంతోష్ కుమార్, నాగార్జున, గ్రామస్థులు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దాని స్థానంలో వీబీ రాంజి పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయానికి గురి చేసిందని వెంటనే ఆ పథకాన్ని రద్దు చేసి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పటిష్టంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పద్మ, మండల అధ్యక్షుడు చినబాబు అన్నారు. మంగళవారం మండలంలోని మంచుప్పుల గ్రామంలో వారు మాట్లాడుతూ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ మస్టర్ విధానం రద్దు చేయాలని, పని దినాలు 200 రోజులకు పెంచి కూలి రూ.600 ఇవ్వాలని, పని చేసిన కూలీలకు వారం వారం డబ్బులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఉద్యోగ భద్రత, నెలవారీ వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, శోభ, సోమలక్ష్మి, పిచ్చమ్మ, సోమయ్య, రమేష్, యాదమ్మ, మారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో పోలీసు వాహనాల పాత విడిభాగాల వేలం

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు వాహనాల పాత విడిభాగాలను ఈ నెల 15 తారీకు, శుక్రవారం రోజున వేలం వేయనున్నట్లు సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రభుత్వ పోలీస్ వాహనాలకు సంబంధించి రిపేర్ చేయబడిన బ్యాటరీలు, టైర్లు, విడిభాగాలను వేలంలో అందుబాటులో ఉంచుతామని, ఆసక్తి గల వ్యక్తులు శుక్రవారం ఉదయం 10 గంటలకు కమిషరేట్ కార్యాలయంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (యంటీవో)లో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 87126 85158, 9440242895,9949568320 నంబర్లకు సంప్రదించగలరని సీపీ తెలిపారు

## కొండగట్టుకు చేరుకున్న అంజన్న స్వాములు



ప్రజాపక్షం/బచ్చన్నపేట: జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆంజనేయ స్వామి దీక్షాపరులు మంగళవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టుకు చేరుకున్నారు. బచ్చన్నపేట, తమ్మడపల్లి, జనగామ పట్టణ, రఘునాథపల్లి మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో కాలినడకన, వాహనాల ద్వారా తరలివచ్చి అంజన్నను దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో పోగుల నర్సింహులు, అజయ్ కుమార్, కర్ణాకర్, బాలకృష్ణ, వంశీ, ప్రణయ్, రాజు, నాగరాజు, క్రాంతి కుమార్, వంశి, ఇతర భక్తులున్నారు. ఈ సందర్భంగా స్వాములు కొండగట్టు అంజన్నను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం క్షేత్రం వద్ద జై హనుమాన్ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పాత పద్ధతిని కొనసాగించాలి

రైతు సంఘం

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : పాత మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉపాధి పథకంలో పనిచేస్తున్న కార్మికులను సందర్శించి ఆయన మాట్లాడుతూ క్తొగా ప్రవేశపెట్టిన ఉపాధి చట్టం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేసి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేశవులు, ఎల్లయ్య, యాదయ్య, నాగయ్య, పర్షి, సాయిలు, సారమ్మ, నాగమ్మ, కొమురమ్మ, అనిత, లావణ్య, భాగ్యమ్మ, పారిజాతం, శ్రీను, రజిత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## యుజిఇఇలో "అల్ఫోర్స్" విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/కరీంనగర్: అండర్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ( యూజీ ఈఈ ) లో అల్ఫోర్స్ విద్యార్థులు వూట్కూరి శ్రేయాన్ రెడ్డి, గుజ్జుల అశీక్ రెడి,గంగడి చైత్ర అద్భుత ప్రతిభ కనబరిచి ఐఐఐటి హైదరాబాద్ లో సీట్లు సాధించడానికి నిర్వహించిన ఇంటర్వ్యూకి ఎంపికయ్యారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. నిరంతరం కృషి చేస్తే ఎలాంటి పోటీ పరీక్షలయిన విజయం సాధించవచ్చని, అల్ఫోర్స్ విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఇంటర్వ్యూలోనూ సైతం ప్రతిభ కనబరిచి ఐఐఐటి హైదరాబాద్‌లో సీట్లు సాధిస్తారనే విశ్వసిస్తున్నానని అన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను నరేందర్ రెడ్డి అభినందించారు.

# బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

### మైనర్ బాలిక కేసుపై బిజెపి మౌనం వీడాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్



ప్రజాపక్షం/భూపాలపల్లి : మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి నాలిక పరమేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి అజ్మీరా జంపన్న లు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, గత వారం పది రోజుల నుండి రాష్ట్రంలో బండి సంజయ్ కుమారుడు భగీరథపై పోక్సో కేసులో తన కుమారుడిని అరెస్ట్ చేయకపోవడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. దేశం కోసం ధర్మం కోసం అంటూ అనేక ప్రగల్బాలు పలికే బిజెపి నాయకులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ విషయంలో ఎందుకు స్పందించడం లేదని,నీ కొడుకు తప్పు చేస్తే ఒక న్యాయం సామాన్యుడు తప్పు చేస్తే మరొక న్యాయమా అని వారు మండిపడ్డారు. కంచే చేను మేసిన చందంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కొడుకు బరితెగించి చేసిన ఈ వికృత క్రీడలో బండి సంజయ్ కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. బిజెపి పార్టీ కి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, మైనర్ బాలికపై అత్యాచారం అమానవీయ ఘటన అని వెంటనే బండి సంజయ్ తన హోంశాఖ సహాయ మంత్రి పదవికి రాజీనామా చేసి నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభివృద్ధి పై చిత్తశుద్ధితో ఉందని, బండి సంజయ్ కుమారుడు ఎక్కడ ఉన్న అరెస్ట్ చేసి రాష్ట్ర ప్రభుత్వం శిక్ష వేయడం తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భువన సుందర్, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి వెంకి యాదవ్, లక్ష్మి పరమేశ్వరి, హఫీజ్, రాధా, ప్రేమ్ కుమార్, నాగరాజు, కిషోర్ బిక్షపతి, పొనగంటి శీను, పైడిపల్లి రమేష్, నారాయణ, బౌతు రాజేష్, బౌతు రమేష్, ధరావత్ శారద, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిశీలించిన ఎన్‌పిడిసిఎల్ సిఎండి



ప్రజాపక్షం/ములుగు : తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి కర్నాటి కరుణాకర్‌రెడ్డి ఐఏఎస్ ములుగు జిల్లాలో పలు విద్యుత్ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ములుగులో కొత్తగా నిర్మిస్తున్న డిపార్ట్‌మెంటల్ ఎస్‌పిఎం షెడ్ పనులను పరిశీలించిన సిఎండి జూన్ నెలాఖరు నాటికి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రయివేట్ ఎస్‌పిఎం షెడ్‌ను సందర్శించి, ఫెయిల్యూర్ ట్రాన్స్‌ఫార్మర్ల రికార్డు, నిర్వహణ విధానం, పనితీరును పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల ప్రక్రియను మరింత వేగవంతం చేసి రోలింగ్ స్టాక్ పెంచుకోవాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లను రిపేర్లు చేసి త్వరితగతిన అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం 33 కెవి కొత్త లైన్ పనులను సిఎండి పరిశీలించారు. ఈ లైన్ సుమారు 27 కిలోమీటర్ల అటవీ ప్రాంతం గుండా కర్లపల్లి సబ్‌స్టేషన్ నుండి వస్తూ లింగాల కొత్త సబ్ స్టేషన్ కు కలుస్తుందని అధికారులకు వివరించారు. అదేవిధంగా పస్రా సెక్షన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సెక్షన్ ఆఫీస్ పనులను పరిశీలించి, ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ 33/11 కెవి లింగాల నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుతో గుండాల, కొడిశెల లింగాల పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా అందుతుందని సిఎండి తెలిపారు. సిఎండి వెంట సిఈ రాజు చౌహాన్, ఎస్ఈ ములుగు బేతి బిక్షపతి, ములుగు డిఈ ఆపరేషన్ నాగేశ్వర్ రావు, డిఈ ఏటూరునాగారం పురుషోత్తం, డిఈ సదానందం, ఈఈ సివిల్ వెంకట్రాం, ఏడిఈ సివిల్ ప్రణయ్, సందీప్ పాటిల్, తాడ్వాయి ఏడిఈ రాజేష్, ములుగు ఏడిఈ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల భద్రతపై పరిశోధనకు గుర్తింపు

### బోడ సునీతకు జెఎన్‌టియుహెచ్ పిహెచ్‌డి ప్రదానం



ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం రాములుతండాకు చెందిన బోద సునీత కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రతిష్ఠాత్మక డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టాను అందుకున్నారు. హైదరాబాద్‌లోని జోహార్‌లాల్ నెహ్రూటెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు డిగ్రీ ప్రదానం చేశారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మెరుగుదల కోసం డీప్ లెర్నింగ్ ఆధారిత రికమండర్ ఫ్రేమ్‌వర్క్ అనే అంశంపై ఆమె తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ పరిశోధనను డాక్టర్ బి.కాంతి కిరణ్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించారు. బోద సునీత విద్యాభ్యాసాన్ని మహబూబాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు కొనసాగించారు. అనంతరం బిట్స్ వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ పూర్తి చేశారు. ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచిన ఆమెకు భారత ప్రభుత్వం అందించే ఎస్టీ విద్యార్థుల జాతీయ ఫెలోషిప్ కూడా లభించింది.ఈ పరిశోధన భవిష్యత్తులో పారిశ్రామిక భద్రత రంగానికి ఉపయోగకరంగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. బోద సునీత సాధించిన ఈ ఘనతపై కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్థులు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా సిస్టర్‌డే వేడుకలు

ప్రజాపక్షం/గూడూరు: గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ సిస్టర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చింత రమేష్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న డాక్టర్లు లక్ష్మణ్ శ్రీనువాస్ నవతను నర్సింగ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.అనంతరం ఆసుపత్రిలో సేవలందిస్తున్న సిస్టర్లకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు.ఈసందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ చింత రమేష్ మాట్లాడుతూ రోగుల ఆరోగ్య సంరక్షణలో నర్సింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆసుపత్రి వచ్చే ప్రతి రోగిని కుటుంబ సభ్యుల్లా భావించి సేవలు అందించే సిస్టర్లు నిజమైన సేవామూర్తులని కొనియాడారు. సమాజంలో వైద్య సేవల ప్రాముఖ్యత పెరుగుతున్న ఈ సమయంలో నర్సుల సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌సిస్టర్స్ ఇందిరా బేబీ సునీత, సుజయ మంజుల అనురాధ మేరమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భావోద్వేగ సమతుల్యతను కాపాడుకోవాలి

డాక్టర్ నికితా రెడ్డి

ప్రజాపక్షం/మహాదేవపూర్: భావోద్వేగ సమతుల్యతను కాపాడుకోవాలని కోపం,ఆందోళన,నిరాశ,ఒత్తిడి వంటి సమస్యలను శాంతంగా ఎదుర్కోవాలని వైద్యులు నికితా రెడ్డి,వినయ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెంటల్ హెల్త్ కన్వీనర్ వేముల రమేష్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాలు భాగంగా యోగ,మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వైద్యులు నికితా రెడ్డి, వినయ్ మాట్లాడుతూ భావోద్వేగ సమతుల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. శారీరక,రోగ్యాన్ని మెరుగు పరుచుకోవడం ద్వారా మానసిక ఆరోగ్య సమస్యల నివారణ ధ్యానం, యోగా, వ్యాయామం, సరైన నిద్ర, కుటుంబ సభ్యులు, స్నేహితులతో మంచి సంబంధాలు అవసరమని అన్నారు.మద్యపానానికి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని ఎస్‌సిలకే కేటాయించాలి



ప్రజాపక్షం/బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్ష పదవిని ఎస్సీలకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సీనియర్ నాయకులు కళ్లెం రమేష్, మొద్దు బాల భాస్కర్, కర్రె నరేష్, బొట్టు గణపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే ఇంత వరకు ఒక్క ఎస్సీ నాయకునికి కూడా అధ్యక్ష పదవిని కెటాయించకుండా ఎస్సీలకు అన్యాయం చేస్తున్నారని ఇప్పటికైనా జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పదవిని ఎస్సీలకే కెటాయించాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు అధికారంలో లేనపుడు దళితులు వేరే పార్టీ జెండా మోయకుండా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఇన్ని రోజులు ఉన్నారని పదవులు కెటాయించే ఈ తరుణంలో వారిని విస్మరించడం తగదన్నారు. వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు

## ఇళ్ల గణనకు ప్రజలు సహకరించాలి

సర్పంచ్ చింత రవి



ప్రజాపక్షం/దేవరుప్పుల: ఇళ్ల గణనకు ప్రజలు సహకరించాలని సర్పంచ్ చింత రవి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో జనగణన 2027లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9 వరకు ఇండ్ల గణన జరుగుతుంది. అందులో భాగంగానే మంగళవారం మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో సంబంధిత గణాంధికారులు మొదటి దశలో ఇళ్ల వివరాలను, సౌకర్యాలను నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింత రవి మాట్లాడుతూ మొదటి దశలో ఇండ్ల వివరాలను నమోదు చేస్తారని, ఈ గృహ జాబితాలో ఇళ్ల పరిస్థితులు, ఆస్తులు, మౌళిక సదుపాయాల సమాచారం సేకరిస్తారని, అధికారులు అడిగే ప్రశ్నలకు ప్రజలు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రిజ్వాన్ సిరాజ్, సూపర్ వైజర్ రాజు, ఎన్యుమరేటర్లు శ్రావణి, సునీత, జ్యోతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో సమ్మర్ క్యాంప్

ప్రజాపక్షం/ములుగు: కెజిబివి వెంకటాపూర్ నందు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి సమ్మర్ క్యాంప్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సమ్మర్ క్యాంప్ 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో స్పీడ్ మాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్యాన్స్ మ్యూజిక్, కంప్యూటర్ కోడింగ్, స్పోర్ట్స్ అండ్ యోగా ఉంటాయని తెలిపారు. జిల్లాలోని కెజిబివి పాఠశాలలోని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో డిఈవో సిద్దార్థ రెడ్డి, జిసిడిఓ రజితలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగుల్తది



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఆరుగాలం పండించిన పంటను కొనుగోళ్లు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగుల్తదని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నగొట్టిముక్ల చౌరస్తా ప్రధాన రహదారిపై రైతులతో కలసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు చిన్నగొట్టిముక్ల, చెన్నాపూర్, తిమ్మాపూర్ గ్రామాల కొనుగోలు కేంద్రాలకు గత 20 రోజులుగా ఒక్క లారీ కూడా రాకపోవడం ఎంతవరకు వరకు సమంజసమని అన్నారు. వెంటనే ఈ మూడు సెంటర్ల నుంచి వరిధాన్యాన్ని తరలించకపోతే పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. ధర్నా విషయం తెలుసుకున్న తహాశీల్దార్ కమలాద్రి రైతులతో మాట్లాడి నచ్చజెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్, బోళ్ల ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నగరం గ్రామ పంచాయతీ కార్యలయం యందు గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్ బాబు, గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన 14 మంది విద్యార్థులకు మెమెంటో, సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ఉప సర్పంచ్ గుగ్లోత్ నాజం, వార్డు మెంబెర్స్ లక్ష్మణ్, లావణ్య, విజయ, కనకవ్వ, సుభాష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ సిబ్బంది నర్సింలు, తులసీరాం లు పాల్గొన్నారు.

## పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఘనంగా వేడుకలు

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ పట్టణం గోసముద్ర తటాక తీరాన వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశానుగత ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి ఆవుపాలతో అభిషేకం, మహాఅలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ గావించారు. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, లోక కల్యాణార్థం హోమం నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ చేశారు. మెదక్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. పంచముఖి హనుమాన్ ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

# కౌడిపల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా రాస్తారోకో

ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చేతగాని ప్రభుత్వ తీరుతో తెలంగాణ ప్రజలు కష్టాలు పడుతున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో నిలిచిపోయిన ధాన్యం కొనుగోలు నిరసిస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ఆధ్వర్యంలో మండల ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ల నేతృత్వంలో భారీగా రైతులు తరలివచ్చారు. జాతీయ ప్రధాన రహదారి 765 డి పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించేందుకు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటా వెయ్యక రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. కేంద్రాల వద్ద బ్యాగులు, అమాలి కొరత లారీలు రాకని యోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ ధాన్యం అక్కడినే పేరుకుపోయాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను కన్నబిడ్డ లాగా కేసీఆర్ చూసుకున్నాడని గుర్తు చేశారు. కెసిఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది కాకుండా రైతుబంధు, రైతు బీమా కొనుగోలు డబ్బులు వెంటనే వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలించాలని అన్నారు రైతులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని చివరి గింజ కొనుగోలు చేసే వరకు రైతుల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్,కిషోర్ గౌడ్, సాయ గౌడ్, సతీష్, రవి, ఉప సర్పంచ్లు అనిల్, సత్యనారాయణ, అశోక్ గౌడ్, ప్రభు, గోపాల్, నాయకులు సంతోష్ గౌడ్, యాద గౌడ్, మర్రి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు బీఆర్ఎస్ కార్యకర్తలు రైతులు భారీగా తరలివచ్చారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

శ్రీ జలాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత రెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గ్రామ శివారులో వెలసిన జల హనుమాన్ ఆలయంలో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై శ్రీ జలాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఆధ్వర్యంలో శ్రీ జలాంజనేయ స్వామికి అభిషేకం పంచామృతాభిషేకం, హోమం, పల్లె సేవ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో నిర్వహించారు. అంతేగాక ఈ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం హనుమాన్ దీక్ష స్వాములచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. అయితే ఎమ్మెల్యే సునీత రెడ్డి శ్రీ జిలాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్వామి, ఎల్లమ్మ దేవతలను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ, ప్రజలందరినీ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లని చూపు ఉండాలని శ్రీ జలాంజనేయ స్వామిని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ తో పాటు ఆలయ పూజారులు ఎమ్మెల్యే సునీత రెడ్డిని శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా హాజరైన భక్తులందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ తో పాటు ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు కాటం బిక్షపతి గౌడ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్ చారి, హనుమాన్ దీక్ష గురుస్వాములు పత్రాల యాదగౌడ్ పత్రాల ప్రభు గౌడ్, అంజయ్య, బాల్రాజ్ హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి



మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో వివిధ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో సౌభ్రాతృత్వం, ప్రేమ, పరస్పర గౌరవం పెంపొందించే ఈ పవిత్ర పండుగను అందరూ ఐక్యమత్యంతో నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభావానికి ప్రతీక అని పేర్కొంటూ, పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా మసీదులు, ప్రార్థనా స్థలాలు ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని వెల్లడించారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించి పండుగను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీ రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి వెంకట స్వామి, మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు, డిఎస్పిలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ప్రతి ఒక్క విద్యార్థికి దేవాలయం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నేరవేరుస్తుందని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రంథాలయమంటే దేవాలయమని.. ప్రతి ఒక్క విద్యార్థికి ఇది దేవాలయంగా నిలుస్తుందనాన్నరు. జిల్లాలో 17 గ్రంథాలయాల్లో చదవుతో పాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉన్నతమైన అవకాశాలు. వసతులు కల్పించేవిధంగా తోడ్పాడుతామన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషిచేస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా అవకాశం కల్పించిన సిఎం రేవంత్రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రివివేక్ వెంకటస్వామిలకు ప్రత్యేక కృతజతలు తెలిపారు.కష్టపడ్డ ప్రతికార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందన్నారు. ఆనంతరం నూతనంగా నాయకులు దాసరి రా జు.మంద పాండు, శివప్ప, వంగరి నాగరాజు, శ్రీశైలం. పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.

## ప్రత్యేక పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మే 12 . హనుమాన్ జయంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూలు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాజీ నగర్లోని హనుమాన్ దేవాస్థానంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకట్లు కమీటి సభ్యు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆభిషేకపూజ, చందన పూజ , ఆకుపూజ వడమాలపూజ మాన్యసూక్త హోమం, గణపతి నవగ్రహహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య మహిళ సభ్యులు హేమలత, చోల్లెటి లత, నిరుమల్లు రాణి, గౌరిశెట్టి లత, జిల్లా సుచరితలు హనుమాన్ చాలీసా పారాయనం చేశారు. ఆనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ బొల్లి శెట్టి శివయ్య, కమీటి సభ్యులు ఐలేని శంకర్రెడ్డి, పచ్చిమల్లు రవిందర్గౌడు, గోసగాని శోభన్ (20 వార్డు కౌన్సిలరు) , ఐలేని మాధవరెడ్డి,లు పాల్గోనగా పూజారులు రామక పురుశోత్తమశర్మ, రామాక పవన్శర్మలు పాల్గోన్నారు.

## తహాసీల్దార్ కార్యాలయం కొనుగోలు కేంద్రాన్ని తనికి చేసిన ఆర్డీఓ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని, దాన్యం కొనుగోలు కేంద్రన్ని మంగళవారం మెదక్ ఆర్డీఓ రమాదేవి ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా ఆర్డిఓ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న ఫైల్స్ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారిచేశారు. అనంతరం బిఎల్వోల సమావేశంలో పాల్గొని, మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అలాగే దాన్యం కొనుగోలు కేంద్రన్ని అకస్మికంగా తనికి చేసి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆర్డిఓ వెంట డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ఐ ప్రీతి, సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాసాపేటకు చెందిన కేతవత్ మనోహర్, విటల్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మనోహర్ 28 సం॥ అక్కడికక్కడే మృతి చెందగా, విట్టల్ 45 సం॥ కు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేసి, ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సు భాష్ గౌడ్ తెలిపారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల కేంద్రమైన పాపన్నపేట లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ శివారులో గల హనుమాన్ ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల నాయకులు గులాం దస్తగిరి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, అచ్చుకట్ల రమేష్, శివయ్య, టప్ప రాములు, పోతేదార్ వెంకటరమణ, దోమకొండ కిషన్ రెడ్డి, దోసని సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వృద్ధుడు మృతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కాగితం పల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల, కుటుంబీకులు కథనం ప్రకారం కాగితంపల్లి గ్రామానికి చెందిన బెస్త వెంకయ్య (69) కల్లు సేవించే అలవాటు ఉందని, తాగిన మైకంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబీకులు జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతిని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## కథల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత వికాసం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పిల్లల్లోని ఆలోచనా శక్తి, ఊహాశక్తి, సృజనాత్మకతను వెలికి తీయడంలో కథలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని లీడ్ ఎడ్యుఫెస్ట్ నిర్వాహకురాలు కాసుల శోభారాణి అన్నారు. ఈసందర్భంగా కాసుల శోభారాణి మాట్లాడుతూ లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లీడ్ ఎడ్యుఫెస్ట్‌లో భాగంగా నిర్వహించిన స్టోరీ టెల్లింగ్, చేతిరాత పోటీలకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అపూర్వ స్పందన లభించిందని, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని తమ ఆలోచనలను కథల రూపంలో అందంగా వ్యక్తపరిచారు. చిన్న వయసులోనే పిల్లల్లో రచనా నైపుణ్యాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రసం తోష్, ఉపాధ్యాయులు సతీష్, వాలంటీర్లు, ఇ తర ఉపాధ్యాయులు, పాల్గొన్నా రు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.20వేల వేతనం ఇవ్వాలి

**ప్రజాపక్షం/రాయపరి:**గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల వెంకట సాయిలు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని కోరారు. రాష్ట్రంలో సర్పంచ్‌లు లక్షలు పెట్టి గెలిస్తే వారికి కనీసం గౌరవ వేతనం సరిపోను రాకపోవడంతో సర్పంచ్‌లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సమైక్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు

### మాజీ ఎంఎల్‌ఏ నన్నపనేని నరేందర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి సిద్ధమైన నీట్ .యూజి 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు కావడం దేశ విద్యా వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అనుమానాలను కలిగిస్తోంది. ఒక నిముషం ఆలస్యంగా వచ్చిన విద్యార్థిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించని అధికారుల, చెవిపోగులు, గడియారాలు, షూస్, బెల్టులు వంటి చిన్న చిన్న వస్తువులపై కఠిన నిబంధనలు అమలు చేసే వ్యవస్థ, అసలు ప్రశ్నా పత్రాలు ఎలా బయటకు వెళ్తున్నాయనే విషయంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యింది. విద్యార్థులను గంటల తరబడి తనిఖీ చేసే ప్రభుత్వ యంత్రాంగం, పేపర్ లీక్ మాఫియాను అడ్డుకోవడంలో ఎందుకు శ్రద్ధ పెట్టలేకపోయిందనే ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కోట్లాది మంది యువత భవిష్యత్తుతో ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత దారుణమన్నారు. 2014 తర్వాత దేశంలో వరుసగా పేపర్ లీక్ ఘటనలు చోటు చేసుకోవడం బిజెపి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. నీట్, యూజిసి..నెట్, ఎస్ఎస్‌సి, రైల్వే, పోలీస్, టీచర్ ఎలిజిబిలిటీ పరీక్షలు ఇలా అనేక పరీక్షల్లో అవకతవకలు వెలుగుచూశాయి. వివిధ మీడియా నివేదికల ప్రకారం 2019 నుండి 2024 మధ్య దేశవ్యాప్తంగా కనీసం 65 ప్రధాన పరీక్షలు పేపర్ లీక్‌లతో ప్రభావితమయ్యాయి. నీట్ పరీక్షకు సంబంధించి కూడా 2016, 2021, 2024 ఇప్పుడు 2026లో మరల మళ్లీ లీక్ ఆరోపణలు రావడం దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2024లో యూజిసి...నెట్ పరీక్షను కూడా పరీక్ష సమగ్రత దెబ్బతిందంటూ కేంద్ర ప్రభుత్వం స్వయంగా రద్దు చేయాలి వచ్చింది. అప్పట్లో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పేపర్ లీక్‌లను అడ్డుకోలేని కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలమై ఇప్పుడు పరీక్షల నిర్వహణలో కూడా పూర్తిగా చేతులెత్తేసింది. ప్రతి సంవత్సరం విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం వలన వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందన్నారు. పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోని యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల కోసం వేసవి సమ్మర్ క్యాంపు శిబిరం

### మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య




**ప్రజాపక్షం/ నర్సంపేట :**పదో తరగతిలో బలహీన విద్యార్థుల కోసం వేసవి సమ్మర్ క్యాంపు శిబిరం నిర్వహించడం జరుగుతుందని నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలో మంగళవారం పిఎంఎస్‌హెచ్‌ఆర్ఐ ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రేజింగ్ ఇండియా జిల్లా ప్రజా పరిష త్తు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పో డెం కాంతారావు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి బహునూతుల రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు న ర్సంపేట డివిజన్ మండలాలు నర్సంపేట, నల్లబెల్లి, ఖా నాపురం, చెన్నారావుపేట, నెక్కొండ పాఠశాలలో పదవ తరగతి తప్పిన విద్యార్థులకు ఉపాధ్యాయులచే ప్రత్యేక బోధన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య పాల్గొని మాట్లాడుతూ దుగ్గొండి మండలంలో వందశాతం ఉత్తీర్ణత పొందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అభినందించారు. వివిధ మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మే12 నుండి జూన్03వరకు ఉదయం 08 గంటల నుండి మధ్యాహ్న 12 గంటల వరకు అల్పాహారం, రహదారి ఖర్చులు ఒక వెయ్యి రూపాయలు తో చక్కని బోధన కల్పించబడును. ప్రభుత్వం చక్కటి ఈ అవకాశం లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత పొంది రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంగెపు స్వరూప, బత్తిని రాజేష్, కందుల స్వామి, ల్యాద లింగమూర్తి, బానోతు వెంకట్రాం, సమ్మెట సురేష్, లక్కి రమేష్, ఎమ్మార్పీ సభ్యులు, అన్ని మండలాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన తిరుమలాదేవికి ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్‌రావు, సిరివోలు శ్రీధర్‌రావు, ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. దేవాలయంలో మంగళవారం హనుమాన్ జన్మోత్సవం వైభవంగా నిర్వహించారు. భద్రకాళి దేవాలయ దత్తత దేవాలయమైన శ్రీ చెరువులో ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అభిషేకాలు నిర్వహించిన తదుపరి హోమం నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం భక్తుల రామనామస్మరణలతో అట్టహాసంగా జరిగాయి. మండలంలోని తొనిగండ్ల, పట్టణంలోని హనుమాన్ దేవాలయాల్లో ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. మున్సిపాలిటి పరిదిలోని 5వ వార్డులో కొలువై ఉనన పంచముఖి హనుమాన్ ఆలయ దశమ వార్శికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయ కమిటి అద్వర్యంలో ప్రత్యేక ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్చరణల మద్య గణపతి పూజా, నవగ్రహ పూజలతో వేడుకలు ప్రారంబమయ్యాయి. సిందూరం అలంకారం, హోమం, కుంకుమ పూజా, స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయకమిటి ఏర్పాట్లు చేసింది.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయిభగీరథను వెంటనే అరెస్టు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష గుర్రం అజయ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికకు బలవంతంగా డ్రగ్స్ తాగిపించి అత్యాచారం చేశాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 8వ తేదీన పోక్సో కేసు నమోదు అయిందని, ఈ కేసు నమోదయి మూడు రోజులు కావస్తున్న పోలీసులు ఇప్పటివరకు బండి భగీరథపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. పోక్సో కేసు నమోదైతే వెంటనే అమ్మాయి వాయిస్‌ను జడ్జి ముందు రికార్డు చేయాలని, నేరారోపణ ఎదుర్కొంటున్న నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారించాలని నిబంధనలు ఉన్నా పోలీసులు అటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. గతంలో కూడా బండి సాయి భగీరథ చదువుకుంటున్న కాలేజీలో విద్యార్థుల్ని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేశాడని భౌతిక దాడులకు పాల్పడ్డాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అలాంటి ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు, సాక్షదారలుగా పెద్ద ఎత్తున వచ్చాయని, ఇప్పుడు మైనర్ బాలికను హత్యాచారం చేశాడని కేసు నమోదు అయింది.ఈ కేసు నుండి తప్పించుకోవడం కోసం బండి సాయిభగీరథ కరీంనగర్ లో సదరు బాలికపై హనీట్రాప్ చేసిందని కేసు పెట్టాడు. ఆరోపణలను చట్టం ముందు ధైర్యంగా ఎదుర్కోవడం చేతకాక ఇలాంటి కౌంటర్ కేసులు పెట్టడం దుర్మార్గమని, బండి సంజయ్ అతని కుమారుడు భగీరథ తన ఆర్థిక, రాజకీయ, అంగ బలాన్ని ఉపయోగించి ఈ కేసును ఎలా అయినా మాఫీ చేయాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సాక్షాత్తు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన కుమారుడిపై మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు వస్తే స్వచ్ఛందంగా ఆ పదవికి రాజీనామా చేయాల్సింది పోయి అదొక రాజకీయ కుట్ర అని ప్రకటించడం తన బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుంది. ఈకార్యక్రమంలో మహేష్ ,పవన్, వినయ్ ,నవీన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయం కంటే ఆరోగ్య ముఖ్యం

### వీకెండ్‌లలో మద్యం దుకాణాల బంద్‌పై ప్రభుత్వం ఆలోచించాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలానికి చెందిన సహజ కవి రాపాక శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సామాజిక బాధ్యతతో కూడిన విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల భద్రత, యువత భవిష్యత్తును కాపాడే దిశగా శని, ఆదివారాల్లో మద్యం దుకాణాలను బంద్ చేయాలని ఆయన కోరారు. ఇటీవల పెట్రోల్ బంకుల బంద్ అంశానికి ప్రజల నుండి లభిస్తున్న మద్దతును ప్రస్తావించిన రాపాక శ్రీనివాస్ ఒక రోజు పెట్రోల్ లేకుంటే ప్రయాణ ఆగుతుంది...కానీ మద్యం వలన అనేక కుటుంబాల జీవితాలు శాశ్వతంగా చీకటిలోకి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఆదాయం అవసరమే అయినా, ఆ ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థలు దెబ్బతినకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వీకెండ్‌లలో మద్యం వినియోగం అధికమై రోడ్డు ప్రమాదాలు, కుటుంబ హింస, ఆర్థిక ఇబ్బందులు యువతలో చెడు అలవాట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు అభివృద్ధిని కేవలం ఆదాయంతో కాకుండా, సమాజంలో ప్రశాంతత ఎంత పెరిగిందన్న దానితో కొలవాలి. మద్యం విక్రయాల వలన వచ్చే ఆదాయం కన్నా, ఆరోగ్యవంతమైన కుటుంబాలు రాష్ట్రానికి పెద్ద సంపద అని రాపాక శ్రీనివాస్ అన్నారు. కనీస శని, ఆదివారాల్లో మద్యం దుకాణాలను మూసివేస్తే కుటుంబ సభ్యులు కలిసి గడిపే సమయం పెరుగుతుందని, యువత చెడు వ్యసనాల నుండి కొంత వరకు దూరమయ్యే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని వీకెండ్‌లలో మద్యం దుకాణాల బంద్‌పై సమగ్ర చర్చ జరిపి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ విజ్ఞప్తి సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమవుతూ పలువురు మేధావులు, మహిళా సంఘాలు, యువజన సంఘాల నుండి మద్దతు లభిస్తుంది.


## కొలనుపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొలనుపల్లి గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అనుబంధంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్, రాజ్ కుమార్‌లు మాట్లాడుతూ శాస్త్రవేత్తలు రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించాలని అన్నారు. అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల ఆరోగ్యం కాపడడం, పంట మార్పిడిన పాటించి సుస్థితర ఆదాయాన్ని పొందాలని అన్నారు. సాగు నీటిని ఆదా చేయడం, మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను పండించి అధిక ఆదాయాన్ని ఆర్జించాలని అన్నారు. సేంద్రీయ పద్దతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, వంగాల ఎల్లమ్మ, ఉప సర్పంచ్ శ్రీధర్, ఏఈఓ మనస్విని, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కి

## తెలంగాణ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు




**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ పురస్కారం తెలగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం అందించారు. ఈ పురస్కారంతోపాటు కళాశాల అభివృద్ధి కోసం రూ.1,00,000లు, రూ. 10,000/ నగదు ప్రోత్సాహక చెక్కును అందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ఈ పురస్కారం తన వ్యక్తిగత విజయమే కాకుండా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషికి లభించిన గుర్తింపన్నారు. ఒక ప్రభుత్వ కళాశాల కూడా సంకల్పం, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం మా బాధ్యత మాత్రమే కాదు, అది మా లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగుని ంపే విద్యా దీపంగా కళాశాలను నిలుపుతానని, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, సాంకేతిక వనరులు, పరిశోధ న, విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలలో తెలంగాణ రా ష్ట్రంలోనే ఉత్తమ కళాశాలగా తీర్చిదిద్దేందుకు నిరంత రం కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా విద్యార్థుల కలలను నిజం చేయడం కోసం అధ్యాపక బృందంతో కలిసి మరింత అంకితభావంతో పనిచేస్తానన్నారు. విద్య, వి లువలు, విజన్ ఈ మూడు అంశాల ఆధార ంగా కళాశాలను అభివృద్ధి పథ ంలో ముందుకు నడుపు తూ ప్రతి తరగతి గది ఒక సూ ్ఫర్తి వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల కు మరింత ప్రాధాన్యత ఇస్తామన్నారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, ఉన్నత విద్యాశాఖ అధికారులకు, అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యార్థులకు ఆ యన కృతజ్ఞతలు తెలిపారు.

## నెక్కొండలో ప్రారంభమైన జనగణన సర్వే



**ప్రజాపక్షం/నెక్కొండ:** దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనాభా లెక్కల ప్రక్రియకు తొలి అడుగుగా గృహ గణన సర్వే వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ప్రారంభమైంది. మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చిన సిబ్బంది ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వేను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జనగణన ప్రక్రియ చార్జ్ అధికారి, తహసీల్దారు వేముల రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని 85 మంది ఎన్యుమరేటర్లు, 9 మంది రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 94 మంది అధికారులు విధుల్లో ఉన్నారు. వీరి పనితీరును పర్యవేక్షించేందుకు 14 మంది సూపర్‌వైజర్లు, ఒకరు రిజర్వ్ సూపర్‌వైజర్‌గా నియమితులయ్యారు. ఈ నెల 11న ప్రారంభమైన గృహ గణన సర్వే జూన్ 9 వరకు కొనసాగనుంది. ఈ సర్వేలో ప్రధానంగా గృహాల వివరాలను నమోదు చేస్తున్నారు. ఇంటి యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, గ్యాస్ కనెక్షన్ ఉందా లేదా, గృహ నిర్మాణ విధానం స్లాబ్, పెంకుటిల్లు, గుడిసె వంటి వివరాలు నమోదు చేస్తున్నారు. అలాగే తాగు నీరు వనరు బోర్‌వెల్, బావి లేదా ప్రభుత్వ పైప్‌లైన్ ద్వారా అందుతున్నదా అనే అంశాలను కూడా సేకరిస్తున్నారు. ఇంటి గదుల సంఖ్య, మరుగుదొడ్డి సౌకర్యం, విద్యుత్ వినియోగ పరిస్థితి, విద్యుత్ పొందుతున్నారా లేక సాధారణ బిల్లు చెల్లిస్తున్నారా వంటి సామాజిక ఆర్థిక అంశాలపై కూడా అధికారులు ప్రశ్నలు అడుగుతున్నారు. మొత్తం 33 ప్రశ్నల ఆధారంగా ప్రతి కుటుంబ వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నారు. సేకరించిన సమాచారం ప్రతి రోజు జిల్లా స్థాయి అధికారులకు ఆన్‌లైన్‌లో చేరుతుందని తహసీల్దారు తెలిపారు. గ్రామాల్లో రాజకీయ పక్షాలు గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, సహకరిస్తుండడంతో సర్వే సజావుగా సాగుతుందని ఆయన ఉందన్నారు. ఈ సర్వే కార్యక్రమానికి ఎంపిడిఓ ఇన్‌చార్జి అధికారిగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు పల్లకొండ రవి, ఏఎస్ఓ హనుమంతు, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ హంస నరేందర్, ప్రత్యేక డిప్యూటీ తహసీల్దారు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన ప్రసాద వితరణ



**ప్రజాపక్షం/నెక్కొండ:** హనుమాన్ జయంతి వేడుకలు నెక్కొండ మండలంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పంచముఖ అంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. దేవస్థానం కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి సంపత్‌రావు, వైస్ చైర్మన్ యాట పూర్ణ చందర్, కోశాధికారి మోడెం రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి అన్న ప్రసాద సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి వంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాల్లో నిర్వహించే అన్న దాన కార్యక్రమాలు సేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు లావుడ్యా తిరుమల్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బండి భాస్కర్ రెడ్డి, ముప్వా వెంకటేష్ రెడ్డి, కంది నర్సింహారెడ్డి, బానోత్ బాలాజీ, గంధం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** కాంగ్రెస్ పార్టీ గట్టికల్ గ్రామశాఖ అధ్యక్షుడిగా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్త మెరుగు ప్రభాకర్‌ను నియమించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మడల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కొంత మంది కాంగ్రెస్ మండల నాయకులు పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కాకుండా వేరే నాయకులకు పదవులను కట్టబెట్టాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి లేనప్పటి నుండి పార్టీ కోసం పనిచేసిన వ్యక్తం ప్రభాకర్ అని అన్నారు. అలాంటి వ్యక్తిని గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమించాలని అన్నారు. మండల నాయకుల ఏకపక్ష నిర్ణయాలతో ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని అన్నారు. పాలకుర్తి ఎంఎల్ఏ యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు చొరవ తీసుకొని పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ నాయకులు మెరుగు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

### నైతిక బాధ్యత వహించి కేంద్ర మంత్రిగా బండి సంజయ్ రాజీనామా చేయాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పై హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదై ఐదు రోజులవుతున్న పోలీసులు అరెస్టు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని, తక్షణమే అరెస్టు చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాల అమలు సామాన్యులకు ఒక రకంగా బడా బాబులకు మరోరకంగా ఉంటాయా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి సభా బందోబస్తులో ఉండి అరెస్టు చేయలేకపోయామని పోలీసు అధికారులు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాలిక తల్లిదండ్రులు అనేక రోజులుగా తిరిగిన కేసు నమోదు చేయడంలో తాత్సారం చేయడం, బాధితురాలిని భయభ్రాంతులకు గురిచేసే విధంగా కరీంనగర్ టూ టౌన్ లో కేసు నమోదు కావడం ఇదంతా ఒక పథకం ప్రకారము జరుగుతున్నట్లే కనిపిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాలు, మహిళా సం ఘాల ఆధ్వర్యంలో జరిగిన ఒత్తిడితో ఎట్టకేలకు రాష్ట్ర ప్ర భుత్వం ప్రత్యేక అధికారితో విచారణకు ఆదేశించిందన్నారు. కా లయాపన కోసమే విచారణలు అయితే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఇలాంటి కేసులలో డైరెక్టుగా బాధితులని మెజిస్ట్రేట్ ముందు ప్రవేశ పెట్టాలని గతంలో బండి సంజయ్ చెప్పిన విషయాన్ని గుర్తు చేసి మందికైతే ఒక న్యాయం మనకైతే ఇంకో న్యాయమా అని విమర్శించారు. ప్రధానమంత్రి చెప్పిన బేటీ బచావో అంటే ఇదేనా అని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఇలాంటి అన్యాయాలు జరుగుతుంటే మహిళా మంత్రులు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం శోచనీయంగా ఉందన్నారు. బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా తన అధికారాన్ని పలుకుబడిని ఉపయోగించి బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడం, కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం మానుకోవాలన్నారు. తన కొడుకు ఎ లాంటి నేరం చేయలేదని చెబుతున్న బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసి విచారణకు సహకరించి కడిగిన ము త్యం లాగా కొడుకు బయటికు వచ్చిన తర్వాత తిరిగి మంత్రి పదవి స్వీకరించడం సబబుగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్ర భుత్వం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిర్దిష్ట కాల వ్యవధి లో విచారణ జరపాలని, బాధిత కుటుంబానికి పూర్తిస్థాయి లో రక్షణ కల్పించాలని, భగీరథ్ తో పాటు ఈ వ్యవహారంలో భాగస్వాములైన,ఎంతటి బడాబాబులైన వారందరిని చట్ట ప్ర కారం కఠినంగా శిక్షించాలని ,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చట్టరీత్యా తగిన చర్యలు తీ సుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఒక కెమెరా 100 మంది సిబ్బందితో సమానం

రూరల్ సీఐ ఫణిదర్



**ప్రజాపక్షం/తలమడుగుః** శాంతిభద్రతల పరిరక్షణకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, ప్రతి గ్రామం సీసీ కెమెరాల ఏర్పాటులో ఆదర్శంగా నిలవాలని రూరల్ సీఐ కె. ఫణిదర్ సూచించారు. మంగళవారం కోదడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన 14 సీసీటీవీ కెమెరాలను ఎస్సై రాధికతో కలిసి ఆయన ప్రారంభించారు. ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, వీటి ద్వారా గంజాయి రవాణా, రోడ్డు ప్రమాదాలు, నేరాలను నియంత్రించడం సులభమవుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ ప్రియాంక లస్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, పాల్గొన్నారు.

## బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

**ప్రజాపక్షం/తలమడుగుః** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనా ఎందుకు అరెస్ట్ చేయడం లేదని బిఆర్‌ఎస్ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం తలమడుగు మండల బిఆర్‌ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని కుటుంబాల రక్షణకే వాడుకుంటున్నాయని, మహిళల రక్షణను విస్మరించాయని విమర్శించారు. భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేసి బాధిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తోట వెంకటేష్, తోట శ్రీనివాస్, మాడూరి రమాకాంత్, కటకం శ్రీనివాస్, కార్తీక్ రెడ్డి, ఆశన్న యాదవ్, దేవ్ రావు, పునాజీ పల్లవి పాల్గొన్నారు.

## నందిపేట్ హైస్కూల్లో సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం / నందిపేట్:** నందిపేట్ హైస్కూల్‌లో మంగళవారం సర్పంచ్ లింగం సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. అన్ని తరగతుల విద్యార్థులు ఉపయోగించుకోవచ్చని ఆయన చెప్పారు. ఉదయం స్నాక్స్ ఇస్తారని అందరు పిల్లలు ఉపయోగించుకోవాలని సూచించారు.

## పెన్షన్ దారుల ఇబ్బందులు

**ప్రజాపక్షం / నందిపేట్ :** వృద్ధులు బీడీ కార్మికులకు ఎక్కడ పింఛన్ ఇస్తున్నారో తెలియని వైనం... ఎండలో ఎక్కడికి వెళ్ళాలో తెలియక అయోమయంలో పెన్షన్ దారులు... పోస్టాఫీస్‌లో ఇద్దరిని నియమించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. గతంలో పోస్టాఫీస్ వద్ద నలుగురు సిబ్బంది నియమించి పెన్షన్ ఇచ్చేవారు. ఇప్పుడు గ్రామ పంచాయతీ వద్ద ఇస్తున్నారు. రాజ్‌నగర్ నుండి గ్రామ పంచాయతీ వద్దకు వెళ్లడానికి సుమారు అరగంట సమయం పడుతుంది. ఈ ఎండలో అక్కడికి వెళ్ళేసరికి ఎక్కువ సంఖ్యలో జనం ఉండడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

## బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను అరెస్టు చేయాలి



**ప్రజాపక్షం/మోర్తాడ్ః** ఫోక్సో కేసు నిందితుడు అయిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్‌ను తక్షణమే అరెస్టు చేయాలని మోర్తాడ్ బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మోర్తాడ్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడు అనడం హాస్యాస్పదం సిట్ విచారణ పేరిట నిందితుణి తప్పించే ప్రయత్నం చేస్తున్న సర్కారు మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగితే మూడు నెలల వరకు ఎందుకు ఫిర్యాదు తీసుకోలేదు..? రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ల మధ్య ఫెవికాల్ బందం.. అందుకే నిందితుడిని కాపాడుతున్నారు. బాధితురాలిపైనే ఎదురు కేసులు పెట్టడం అత్యంత దుర్మార్గం.. చట్టం తన పని తాను చేయాలి. కేంద్ర మంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడు అనడం హాస్యాస్పదం అని ఏలియా ఆరోపించారు. ఒక మైనర్ బాలికపై డ్రగ్స్, మద్యం ఇచ్చి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా, పోలీసులు మూడు నెలల పాటు ఫిర్యాదు తీసుకోకుండా తాత్సరం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని ఆరోపించారు. పోక్సో చట్టం ప్రకారం మైనర్ బాలిక చెప్పేది వేదం అని, అటువంటి కేసులో బాధితురాలికి రక్షణ కల్పించాల్సింది పోయి .. నిందితుడు ఆమెపైనే తిరిగి హనీ ట్రాప్ పేరుతోఓ కేసు పెట్టడం దారుణమని అన్నారు. మైనర్ బాలిక హనీ ట్రాప్ చేస్తుందా..? అని ఆయన ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే బండి సంజయ్ తన పలుకుబడి ఉపయోగించాడని అర్థమవుతోందని అన్నారు. అందుకే ఒక కేంద్ర మంత్రి కొడుకు పై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని, పొద్దున లేస్తే కేసీఆర్ కుటుంబం మీద, కేటీఆర్ మీద, హరీష్ రావు, మీద విషం చిమ్మే బండి సంజయ్, తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇతరుల వ్యక్తిగత విషయాలను రాజకీయం చేసే సంజయ్, ఇప్పుడు తన కొడుకుపై వచ్చిన ఈ పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేసి తన నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగిరత్‌ను వెంటనే అరస్టు చేయాలి. ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. బాధితురాలికి, ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తి స్థాయి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులు ఇప్పటికైనా ఒత్తిళ్లకు లొంగకుండా చట్టాన్ని గౌరవించాలని, బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ పిఎసిఎస్ ఛైర్మన్ కల్లెం అశోక్, జిల్లా నాయకులు గోపి డి.సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ అశోక్, గంధం మహిపాల్, చిన్నారెడ్డి, మహేందర్, గనసాయి, సురేందర్ పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై సిఎం సమీక్ష



**ప్రజాపక్షం/నిజామాబాద్ః** రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లు, వరి ధాన్యం సేకరణ ప్రక్రియపై సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులు వీసీలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయి చైతన్య అధికారులు పాల్గొనగా సిఎం మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో జిల్లా మొదటిస్థానంలో ఉందని, మొక్కజొన్న కొనుగోలు సైతం 88శాతం పూర్తయిందని సిఎం దృష్టికి తెచ్చారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నామని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలుంటే తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి వీరస్వామి, పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీన్, అరవింద్‌రెడ్డి, డీఆర్‌డీఓ సాయన్న, మార్క్‌ఫెడ్ డీఎం క్రాంతి, మార్కెటింగ్ శాఖ ఏడీ గంగుబాయి, జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాస్, రవాణాశాఖ డీటీసీ దుర్గా ప్రమీల, ఎంవీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మేరు కార్పొరేషన్ ఏర్పాటు కల నెరవేరింది

సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి , కార్పొరేషన్ చైర్మన్ వెంకట్‌రాజం





**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గత 20 సంవత్సరాలుగా మేరు కులానికి కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వాలకు ప్రధాన డిమాండ్‌గా విన్నవించుకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మేరు కులానికి కార్పొరేషన్ ప్రకటించటంతో మేరు కులస్తుల కల నెరవేరిందని చైర్మన్ సంఘ వెంకట్‌రాజం, వైస్‌చైర్మన్ మాడిశెట్టి లక్ష్మీ నారాయణలు అన్నారు. మేరు భవనంలో నూతనంగా నియమించబడిన చైర్మన్, వైస్ చైర్మన్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్‌రావు సభ అధ్యక్షత వహించగా వెంకటరాజం మాట్లాడారు. మేరు కులానికి ఫెడరేషన్ ఏర్పాటు చేస్తూ 50 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు యావత్ రాష్ట్ర మేరు కులస్తుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కరెంట్ వసతిని మేరు కుల వృత్తి దుకాణాలకు కూడా వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వం బట్టలు కుట్టించే ప్రతి విభాగంలో యూనిఫాంలలో కాంట్రాక్ట్‌లను మేరు కులస్తులకు ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. దీనిపై చైర్మన్ స్పందించి మూడు డిమాండ్లు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్‌రావుతో పాటు నగర మేరు సంఘం అధ్యక్షులు వెన్ను దేవానంద్, చంద్రకాంత్, రాజేశ్వర్, నర్సింలు, పాండు, సురేష్, అరుణ్ చంద్, శివకుమార్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో రెమిడియల్ ఎడ్యుకేషన్ డే



**ప్రజాపక్షం/ నేరడిగొండః** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ రోజు రెమిడయల్ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ .. సప్లమెంటరీ పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. గత పది రోజులుగా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అధ్యాపకులచే ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వాడుకొని పరీక్షల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సురేష్, నాగారావు పాల్గొన్నారు.

## మెడిటేషన్‌తోనే ప్రశాంతత

డాక్టర్ సందీప్



**ప్రజాపక్షం/ ఉట్నూర్ః** ఒత్తిడి లేని జీవితం కోసం ప్రతి ఒక్కరూ మెడిటేషన్ అలవాటు చేసుకోవాలని డాక్టర్ జాదవ్ సందీప్ సూచించారు. మంగళవారం ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ నిత్యం ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, మంచి అలవాట్లు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు ధనుంజయ, జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**ప్రజాపక్షం/మావలః** ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని ఆధేశించారు. కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలించి రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద కోతలు ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రైవేట్ గోదాములను వినియోగించుకోవాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని సూచించారు. కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ చిత్రు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి విజయానికి తొలిమెట్టు

కలెక్టర్ రాజర్షి షా

**ప్రజాపక్షం/మావలః** ఓటమి విజయానికి సోపానం వంటిదని, విద్యార్థులు నిరాశ చెందకుండా పట్టుదలతో చదివి విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం భుక్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి సప్లిమెంటరీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ, లోపాలను సరిదిద్దుకుని చదివితే ఖచ్చితంగా విజయం సాధిస్తారని ధైర్యం చెప్పారు. విద్యార్థుల కోసం డిజిటల్ క్లాసులు, అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.